అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు : 04

# అహుడ అభివృద్ధికి సమూల మార్పులు

- పారదర్శకతే ప్రామాణికంగా 'వెబ్సైట్'
- ప్రతి గురువారం అహుడ కార్యాలయంలో గ్రీవెన్స్, సమీక్ష
- 'అనంత'లో మహిళలకు పింక్ టాయిలెట్లు, హౌసింగ్ బోర్డులో స్విమ్మింగ్ పూల్
- సమీక్షా సమావేశంలో చైర్మన్ టి.సి.వరుణ్, వైఎస్ చైర్మన్ శివనారాయణశర్మలు వెల్లడి




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అహుడా చైర్మన్, వైఎస్ చైర్మన్లు , హాజరైన అధికారులు

**అనంతపురం అక్టోబరు 09 ప్రభాతవార్త**

అహుడ అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమూల మార్పులను అమలు చేసి, పారదర్శకతే ప్రామాణికంగా వెబ్సైట్..ఈ యాక్షన్, ప్రతి గురువారం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించడంతో పాటు సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, వైస్ చైర్మన్, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మలు పేర్కొన్నారు. గురువారం అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(అహుడ) కార్యాలయంలో వారు సంయుక్తంగా ప్రత్యేక సమీక్షా సమావేశం అధికారులతో నిర్వహించారు.

ఈ సమీక్షలో ప్రధానంగా పారదర్శకతే ప్రామాణికంగా అహుడ లేఔట్లను వెబ్సైట్లో పొందుపరిచి ఈ యాక్షన్లో ప్లాట్లను నిర్ణయించాలని, ఆదాయ వనరులను పెంపొందించుకుంటూనే, విస్తృత పౌరసేవలు అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత ఎన్టీఆర్ ఎంజిఐ లేఔట్లతో పాటు నూతనంగా అహుడ ఆధ్వర్యంలో కదిరి, కళ్యాణదుర్గం, గుమ్మఘట్ట, రాచనపల్లి తదితర ప్రాంతాల్లో మరిన్ని లేఔట్లు ఏర్పాటు చేయాలని, వాటిని త్వరితగతిన అభివృద్ధి చేయడంతో పాటు ల్యాండ్ బ్యాంకును విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రవేటు లేఔట్ల అనుమతి కోసం సరళీకృతమైన విధానాన్ని అమలు చేయాలని, ఇప్పటివరకు అనుమతులు తీసుకోని యజమానులు ఈ నెల 23వ తేదీలోపు అనుమతులు ఇచ్చేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఇకపై ప్రతి గురువారం ఉదయం 10 గంటలన ఉంచి 12గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ను నిర్వహిస్తానని, అనంతరం సమీక్ష సమావేశం వుంటుందని చైర్మన్ టి.సి.వరుణ్ తెలిపాడు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల అభివృద్ధిలో క్రియాశీలకం చేయడమే చేయాలన్నదే తమ సంకల్పమన్నారు. అలాగే అనంతపురంలో అతి త్వరలోనే మహిళల కోసం పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయడంతో పాటు హౌసింగ్ బోర్డులో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి చర్యలు వివిధ అభివృద్ధి అంశాలకు సంబంధించి త్వరలో జరగనున్న అథారిటీ సమావేశంలో ఆమోదముద్ర వేస్తామన్నారు. ఈ సమీక్షలో ప్లానింగ్ అధికారి ఇషాక్, సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ఈఈ దుశ్యంత్, డిఈలు రేవంత్, జ్యోతి, జెపిఓ హరీష్చౌదరి, సర్వేయర్ శరత్బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కండి

ఎంపి అంబికా లక్ష్మినారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం సిటీ, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

జిల్లా అభివృద్ధిలో అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని ఎంపి అంబికా లక్ష్మినారాయణ సూచించారు. జడ్పి ప్రాంగణంలోని డిపిఆర్సి సమావేశ భవనంలో దిశ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పథకాలు అందించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా గురుకుల పాఠశాలలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ ద్వారా ప్రతియేటా రూ.60 నుంచి 70 కోట్లు ఓ అండ్ ఎం నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. అయితే అన్ని పంచాయితీలు, మున్సిపాలిటీల ద్వారా గ్రాంట్ రావాల్సి ఉందని జిల్లా కలెక్టర్ చొరవ చూపి నిధులను జమా చేయించాలని సూచించారు. ప్రధానంగా గ్రామీణ నీటి సరఫరా, పంచాయితీ రాజ్ వైద్య ఆరోగ్య శాఖ వ్యవసాయ రంగం సర్వశిక్ష అభియాన్, ఉపాధిహామీ, జాతీయ రహదార్ల అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి....ప్రపంచాన్ని శాసిస్తోంది

- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి
- బాలికల భద్రత సామాజిక భద్రత: మంత్రి ఎస్.సవితమ్మ
- బాలికల భద్రతకు అనేక చర్యలు
- బాలికల విద్యతోనే అభివృద్ధి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్
- 1000 మంది విద్యార్థులతో గోరంట్లలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం




జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి సవితమ్మ, సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి, కలెక్టర్

**గోరంట్ల, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి అని, మహిళలు అన్ని రంగాల్లో రాణించడం జరుగుతోందని రాష్ట్ర చేనేత జౌళి, బిసి సంక్షేమ శాఖా మంత్రి ఎస్.సవితమ్మ అన్నారు. గురువారం గోరంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని 1000 మంది విద్యార్థినిలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్లు శాంతి కపోతాన్ని ఎగరవేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నుండి గోరంట్ల ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ వరకు కొనసాగి, మానవహారం చేసి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవితమ్మ మాట్లాడుతూ బాలికలు, మహిళలు ఏదైనా అనుకుంటే సాధించగలరన్నారు. ఎంతోమంది మహిళలు ఉన్నతస్థాయి పదవుల్లో ఉండడం జరిగిందన్నారు. ఏ రంగంలో అయినా మహిళల ప్రాధాన్యత ఉందన్నారు. అందుకని ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొని రావడం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు ఆస్తిలో భాగం కల్పించడం జరిగిందన్నారు. అదే స్పూర్తితో ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల సాధికారతకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతోందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా అంతమందికి పథకం వర్తించేలా చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎవరు ఎక్కడ డ్రాప్ అవుట్స్ కాకూడదన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు కాకూడదన్నారు. నాణ్యతమైన విద్యను అందించేందుకు పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లను నియమించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడాలని, అమ్మ పేరుతో మొక్కను నాటాలని, సంరక్షించాలన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు మహిళలకు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలన్నిటిని వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల చదువుకుని ఉన్నత స్థాయిని అధిరోహించాలన్నారు. విద్యతోనే అన్ని అందుతాయన్నారు. విద్యార్థినిలు పాఠశాలకు వెళ్లి చదువుకోవాలన్నారు. ఎవ్వరు కూడా బడి మానివేయరాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో ఆడపిల్లలకు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో ముచ్చటించి ఏం చదువుతున్నారు, ఎంతవరకు చదువుతారు, చదివి ఏ స్థాయికి వెళతారు తదితర వివరాలను అడిగి నాణ్యమైన విద్యను పొంది ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అలాగే విద్యార్థినిలు తమకు క్రీడా మైదానం లేదని తెలుపగా కలెక్టర్ వెంటనే క్రీడా మైదానాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే విద్యార్థినులు పాఠశాల ప్రాంగణంలో చేసిన నృత్యాలను అందరినీ అలరించాయి. వారిలో 9వ తరగతి చదువుతున్న స్వప్నకుమారిని శాలువా కప్పి కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ప్రమీల, డిపిఓ సమత, తహశీల్దార్ మారుతిప్రసాద్, ఎంపిడిఓ కమలాబాయి, ప్రధానోపాధ్యాయులు బి.ఈశ్వరప్రసాద్, సూపర్వైజర్ నాగరాణి, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, హస్తకళల కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, నాగే నాయక్, నిమ్మల శ్రీధర్, నిమ్మల విద్యాధరణి, వార్డు మెంబర్ లక్షిమ నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, సుబ్బారెడ్డి, చింత రామచంద్రారెడ్డి, ఉత్తమరెడ్డి, పచ్చ అశోక్, గిరిధర్గౌడ్, అజంతుల్లా, సింగిల్ విండో అధ్యక్షులు రవిమోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, మల్లాపల్లి మహమ్మద్, వెంకటరెడ్డిచ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మానవహారం నిర్వహించిన దృశ్యం



# విశ్వసనీయతకు పట్టం..

## వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎస్.పి. ప్రశాంత్ గౌడ్



ఎస్.పి. ప్రశాంత్ గౌడ్

**హిందూపురం అక్టోబర్ 9 ప్రభాతవార్త**

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకున్న ఎస్.పి. ప్రశాంత్ గౌడ్ దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో వెన్ను చూపని యువ నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ధైర్యవంతమైన యువ నాయకుడిగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలకమైన నేతగా ప్రశాంత్ గౌడ్ అంచలంచెలుగా ఎదిగారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణురెడ్డి సహకారంతో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించి ప్రశాంత్ గౌడ్ విశ్వసనీయతకు పట్టం కట్టారని పార్టీ క్యాడర్ లో హర్షం వ్యక్తం అవుతోంది. జులై 28, 1980 నళశికళ, సూర్య ప్రభాకర్ గౌడ్ దంపతులకు జన్మించిన ప్రశాంత్ డిగ్రీ వరకు విద్యను అభ్యసించారు. విద్యార్థి దశలోనే యూనియన్ నాయకుడిగా, విద్యార్థుల సమస్యల కోసం పోరాడి నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. తదుపరి రాజకీయ ప్రవేశం చేసి 2007లో తెలుగు యువత పట్టణ అధ్యక్షులుగా నియమితులయ్యారు. వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమానికి ఆకర్షితుడై 2014లో వైఎస్ఆర్ సీపీలో చేరారు. స్వల్ప వ్యవధిలోనే పార్టీ కోసం ప్రశాంత్ గౌడ్ చూపిన అంకితభావం గుర్తించిన అధిష్టానం 2015లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసింది. అదే క్రమంలో 2017లో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితుడయి నాయకులు, కార్యకర్తలచే ప్రశంసలు అందుకున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా, గతంలో సొంత పార్టీ నాయకులు, ఇప్పుడు ప్రత్యర్థి పార్టీ వారు తనను ఎన్నో రకాల ఇబ్బందులకు గురి చేసినా చెక్కు చెదరని ఆత్మ విశ్వాసం, అంతకుమించిన తెగువతో రాజకీయ వర్గాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కీలకమైన సేవలు అందించారు. ఈ నేపథ్యంలోనే అధిష్టానం మరోసారి రాష్ట్రస్థాయి పదవి వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా నియమించింది. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ తమ అధినేత వైయస్ జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలన్నదే తమ ధ్యేయమని, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణురెడ్డి నాయకత్వంలో పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తామని, తనకు కీలకమైన పదవికి ఎంపిక చేసినందుకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ కార్యకర్తల కోసం ఇక ముందు కూడా తన కార్యాచరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# అక్రమాల 'పట్టు'..విచారణతో రట్టయ్యేనా..?

- ఎన్హెచ్డీసీ 'పట్టు'రాయితీపై అనుమానాలు
- క్షేత్రస్థాయి విచారణకు త్రిసభ్య కమిటీ
- అక్రమాలపై విచారణ సక్రమంగా సాగేనా..?



క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్న త్రిసభ్య కమిటీ బృందం

**తాడిపత్రి, అక్టోబరు9, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు ఎన్ని పథకాలు ప్రవేశపెడుతున్నారో ఆ పథకాల మాటున అక్రమార్కులు కూడా అన్నే మార్గాల్లో దోపిడీలకు తెగబడుతున్నారు. చేనేతలకు లబ్ధి చేకూర్చాల్సిన పట్టు రాయితీపై కూడా అవినీతి గద్దలు వాలినట్లు, చేనేతల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సరఫరాదారుడు, వినియోగదారుడు అనే రెండు పాత్రలు అక్రమార్కులే పోషించి ప్రభుత్వ ధనాన్ని రూ. లక్షలకు లక్షలు భోంచేసినట్లు ఆరోపణలు వెల్లవెత్తడంతో ప్రభుత్వం ప్రత్యేక విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే చేనేత జౌళిశాఖ అదనపు సంచాలకులు మురళీ కృష్ణ ఆధ్వర్యంలో డిప్యూటీ డైరక్టర్ అనిల్ సాహు, చేనేత జౌళిశాఖ ఏడీ బెన్హ బృందంతో కూడిన త్రిసభ్య కమిటీని క్షేత్రస్థాయి విచారణకు నియమించారు. ఫలితంగా ఈ కమిటీ బృందంతో పాటు చేనేత జౌళి శాఖ ఏడీలు వరప్రసాద్, హరికృష్ణ, ఏడీవోలు మురళీ, శ్రీనివాసులు గురువారం తాడిపత్రి, చిన్నపొలమడ, యాడికి వంటి ప్రాంతాల్లో సరఫరాదారులు, వినియోగదారుల వాస్తవ స్థితిగతులపై విచారణ చేపట్టారు. 2019 నుంచి 2024 వరకు అమాయక చేనేతల పట్టు రాయితీ పుస్తకాలు సేకరించి, వారికి తృణమో ఫణమో విదిల్చి తామే సరఫరాదారులుగానూ, తామే వినియోగ దారులుగానూ ఓ మాయా ప్రపంచం సృష్టించి రూ. లక్షలు కొల్లగొట్టినట్లు ఆరోపణలు వెల్లవెత్తడంతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. కడప, అనంతపురం జిల్లాల్లో ఇలాంటి నయా మోసం వెలుగు చూడటంతో సరఫరా దారులు నిజంగానే పట్టు సరఫరా చేశారా ఆ పట్టు వాస్తవంగానే కార్మికులకు చేరిందా..పట్టు రాయితీ లబ్ధి చేనేతలకు సమకూరిందా అనే అంశాలపై ఈ త్రిసభ్య కమిటీ పరిశీలించనున్నట్లు త్రిసభ్య బృందం తెలిపింది. తమిళనాడులోని సేలమ్ కేంద్రంగా సంగీత టెక్స్టైల్స్, మణి సిల్క్స్, శ్రీరామంజనేయం సిల్క్స్, సుసి ఎంటర్ ప్రైజెస్, విగ్నేస్ యార్న్స్, మదనపల్లిలో పద్మావతి సిల్క్ ట్విస్టింగ్ ఇండస్ట్రీ, అనంతపురంలో చరణ్ సిల్క్ ట్విస్టింగ్, తాడిపత్రిలో బుగ్గరామలింగేశ్వర ట్విస్టింగ్ ఇండస్ట్రీ, యాడికిలోని లాలెప్పతోటలో శ్రీబాలాజీ సిల్క్ ట్విస్టింగ్ యూనిట్ అనేవి ప్రొడ్యూసర్ కంపెనీలుగానూ, తాడిపత్రికి చెందిన రామాంజనేయ, రామేశ్వర,మంజునాథ అనే ఏజెన్సీలు చేనేతలకు పట్టు సరఫరా చేసినట్లుగా రికార్డులు సృష్టించి ఎన్హెచ్డీసీ నుంచి రాయితీ సొమ్ము స్వాహా చేసినట్లు కార్మిక సంఘాల నుంచి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వీటిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో చేనేత జౌళి శాఖ ప్రత్యేక విచారణకు ఆదేశించడం ప్రస్తుతం చేనేత వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2019 నుంచి 2021 వరకు మూడేళ్లలోనే రూ. 27.38 లక్షల రాయితీ విడుదలైనట్లు, ఈ రాయితీ చేనేతలకు అందిందా లేదా అనేది ఈ విచారణ బృందం తేల్చాల్సి ఉంది. ఇంకా 2022, 2023, 2024 ఏడాదిల్లో ఎంత రాయితీ సొమ్ము విడుదలైందనే విషయం కూడా తేలాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో చేనేత కార్మికులకు అందాల్సిన రాయితీ సొమ్మును ఓ మాయా ప్రపంచం సృష్టించి కాజేసిన అక్రమార్కుల గుట్టు ఈ విచారణతో రట్టయ్యేనా అని చేనేతలు, కార్మికసంఘాలు ఎంతో విశ్వాసంతో ఎదురు చూస్తున్నారు. పూర్తి విచారణానంతరం పట్టు రాయితీ ఏ మేరకు సద్వినియోగమయ్యిందో దుర్వినియోగమయ్యిందో తేలనుంది.




# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహించాలి
- అంటువ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి
- పీఎం ఆదర్శ్ గ్రామ యోజన పటిష్టంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్




వీసీ లో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అధికారులతో సమావేశమైన దృశ్యం

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యం) అక్టోబర్ 9 ప్రభాతవార్త:**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్, జిఎస్డబ్ల్యూఎస్ 3 అంచెల నిర్మాణం, సీజనల్ వ్యాధులు, మందుల సరఫరా, ఆసుపత్రులలో పారిశుధ్యం మరియు రోగనిర్ధారణ సేవలు, రీ అసెస్మెంట్ ఆఫ్ పెన్షన్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయ నంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. పుట్టపర్తి కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జేసి అభిషేక్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. విసి అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ చూపుతోంది. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుధ్యం పక్కాగా అమలు చేయాలి. అలాగే మందుల సరఫరా రోగ నిర్ధారణ సేవలు కూడా పటిష్టంగా నిర్వహించాలి. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా జ్వరాలపై సిహెచ్ సి మరియు పిహెచ్సి వారీగా ప్రతిరోజు సర్వే చేయాలి. ఎందుకు సంబంధించి డేటా పక్కాగా నమోదు చేయాలన్నారు. ఇందులో ఆశ ఏఎన్ఎం లను తగిన విధంగా పర్యవేక్షణ చేయాలని, జ్వరం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వేగవంతంగా నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, డయేరియా వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, మెరుగైన పారిశుద్ధం ఉండాలన్నారు. ఇందుకు సంబంధించి సంక్షేమ శాఖ అధికారులు తగిన విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయాలన్నారు. వికలాంగుల పెన్షన్లకు రీ అసెస్మెంట్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రతివారంలో బుధ గురు శుక్రవారాలలో వికలాంగత్వ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జి ఎస్ డబ్ల్యు ఎస్ కార్యాలయాలను మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు సర్వేలను సరైన విధంగా సక్రమంగా నిర్వహించాలన్నారు. జి ఎస్ డబ్ల్యు ఎస్ సిబ్బంది అందరూ ప్రతిరోజు సరైన సమయానికి హాజరవుతున్నారా లేదా కూడా తగిన విధంగా పర్యవేక్షణ చేయాలని జిఎస్డబ్ల్యూఎస్ నోడల్ అధికారిని ఆదేశించారు. అదే విధంగా కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీపై కూడా తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిపిపికి వ్యతిరేకంగా వైసిపి పోరుబాట

- బినామీల పేరిట హస్తగతం చేసుకునే ఎత్తుగడ - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను పిపిపి విధానానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసిపి హయాంలో పేదలకు వైద్య సేవలను అందించడంతో పాటు, పేద విద్యార్థులకు మెడికల్ సీట్లను అందుబాటులోకి తీసుకురావడానికి 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో ఐదు కళాశాలలు నిర్మాణం కూడా పూర్తి అయ్యాయన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన టిడిపి 17 మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులు మెడికల్ సీట్లు పొందేందుకు భారంగా మారుతుందన్నారు. అంతేకాకుండా పులివెందుల మెడికల్ కళాశాలకు 50 సీట్లు మంజూరు అయితే మాకొద్దంటూ సీఎం చంద్రబాబు లేఖరాశారని, మెడికల్ సీట్లు వద్దన్న ఏకైక సీఎం దేశంలో చంద్రబాబు మాత్రమేనన్నారు. తన అనునాయులకు బినామీల పేరిట మెడికల్ కళాశాలను కట్టబెట్టేందుకే పిపిపి విధానాన్ని తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. వైద్య కళాశాలల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాలు చేపట్టి గవర్నర్కు పంపుతామన్నారు. అదే విధంగా గ్రామస్థాయి నుంచి ప్రజలను భాగస్వాములను చేసి ఉద్యమం చేపడుతామని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలో నకిలీ మద్యం విచ్చల విడిగా తయారవుతోందని ఆయన ఆరోపించారు. వేల కోట్ల స్కాం నకిలీ మద్యంలో తయారవుతోందని, ఇందులో ప్రభుత్వంలోని పెద్దలకు కూడా భాగస్వామ్యం ఉందని ఆయన ఆరోపించారు. నకిలీ మద్యంపై పవన్కళ్యాణ్కు సైతం ముడుపులు అందుతుండటం వల్లే, పేదల కడుపు కొడుతున్నా ఆయన మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలో సైతం అన్ని నియోజకవర్గాల్లో విచ్చల విడిగా టిడిపి ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో వైసిపి హయాంలో జరగని మద్యం కుంభకోణాన్ని తెరపైకి తెచ్చారని, వాస్తవానికి కంబలపల్లితోపాటు ఇతర ప్రాంతాల్లో కనిపించిన నకిలీ మద్యం రాకెట్ నిజమైందన్నారు. కనపడకుండా రాష్ట్రం మొత్తం జరుగుతోందన్నారు. విలేకర్ల సమావేశంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

వివాదాలకు వేదిక..ప్రజా సమస్యల పరిష్కార వేదిక
గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు సహకరించండి
4 >>

## భవనాలకు మరమ్మతులు చేయించండి

**హిందూపురం టౌన్ అక్టోబర్ 09 ప్రభాతవార్త**



సురేంద్రకు వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

న్యాయస్థానం భవనం సముదాయంలో ఉన్న పాత భవన సముదాయాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వన్నూరప్ప, రామచంద్రప్పల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్రకు వినతిపత్రం అందజేశారు. భవనాలకు మరమ్మతులు చేపడితే కోర్టు నిర్వహణకు అనుకూలంగా ఉంటుందని గతంలో జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం నిర్వహణకు పాత రెవెన్యూ కార్యాలయాన్ని ఇవ్వడం జరిగిందని దానిని కూడా మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్ర రెడ్డి, శ్రీనివాసులు, అజయ్, అశోక్ లు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి

**ఈ నెలాఖరులోపు ఉపాధి హామీ కూలీలు ఈ కేవైసీ చేయించుకోండి**

**కంబదూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



ఉపాధి హామీ ఎపివో శ్రీదేవి

కంబదూరు మండలంలోని ఉపాధి హామీ కూలీలు ఈ నెలాఖరులోపు ఈ కేవైసీ చేయించుకోవాలని ఏపీవో శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ కూలీలు తమ ఆధార్ ను జాబ్ కార్డుతో అనుసంధానం చేయాలని సూచించారు. ఈకే వైసీ ద్వారానే రోజు వారి హాజరు, కూలీల వేతనాలు చెల్లించబడతాయని ఆమె తెలియజేశారు. కావున ఈ విషయాన్ని గమనించి మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో ఉన్న ఉపాధి హామీ కూలీలు ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందిని సంప్రదించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కేవైసీ ని చేయించుకోవాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**రాయదుర్గం రూరల్ అక్టోబర్ 9 ప్రభాత వార్త:**



నిల్వ ఉన్న నీటిని పార పోయిస్తున్న దృశ్యం

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అలాంటప్పుడే ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని మలేరియా యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. దోమ కాటు వల్ల డెంగ్యూ ప్రాణాంతకం కాగలదని కానీ చిన్నపాటి జాగ్రత్తలతో డెంగ్యూ నివారించవచ్చునని తెలియజేశారు. గురువారం ఆవుల దొట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాశీపురం, వేపురాళ్ళ గ్రామాల్లో దోమలు పుట్టకుండా, కుట్టకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. జ్వరం ఉన్నవారికి రక్త పూతలు సేకరించారు. కాల్వల్లో దోమల లార్వా నివారణకు అబేట్ మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా వారుడెంగ్యూ వ్యాప్తికి ప్రధాన కారణం నీరు నిల్వ ఉండటమే అని, వారానికి ఒకసారి డ్రైడే పాటించి అన్ని పాత్రల్లోని నీటిని ఖాళీ చేసి ఆరబెట్టాలన్నారు. ఇంటి లోపల, బయట పరిశుభ్రతను కాపాడడం ద్వారా దోమల పెరుగుదలను అడ్డుకోవచ్చు అని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ గ్లాసులు, కొబ్బరి చిప్పలు, టైర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. దోమలు కుట్టకుండా రక్షణ కోసం దోమతెరలు ఉపయోగించాలని, సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవడం మంచిదని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే ఎటువంటి అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకోవాలి అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అచ్చమ్మ, శానిటేషన్ సెక్రటరీలు శ్రీదేవి, ఎర్రిస్వామి, మలేరియా హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, రవిరాజు, ఎంఎల్‌హెచ్‌పీ ఏచన, ఆశా కార్యకర్తలు అంజలి, శకుంతలమ్మ, శివమ్మ పాల్గొన్నారు.

## సూపర్ జి ఎస్ టి.సూపర్ సేవింగ్స్ పై అవగాహన

**బ్రహ్మ సముద్రం అక్టోబర్ 9 ప్రభాతవార్త**



సూపర్ జిఎస్టి బ్రోచర్లను విడుదల చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఎంపీడిఓ ఉమా దేవి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించ జరిగింది ఈ సందర్భంగా ఎంపీ డి ఓ ఉమాదేవి ప్రసంగిస్తూప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జిఎస్టి పతకం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని నిత్యావసర వస్తువులు మందులు తదితరవాటి కొనుగోలుపై జిఎస్టి తగ్గించి ఆదా కల్పించిందని తెలియచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఉమాదేవి వైద్యసిబ్బంది. సచివాలయంసిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## మంచి ఆహార అలవాట్ల తోనే సంపూర్ణ ఆరోగ్యం.. సిడిపిఓ నాగమణి

**కనేకల్లు అక్టోబర్ 09 ప్రభాతవార్త**



మహిళలకు జాగ్రత్తలు చెబుతున్న సిడిపిఓ

ప్రతినిత్యం మనం తీసుకునే ఆహారం మంచి అలవాట్లతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ నాగమణి తెలుగులు సూచించారు. పోషణ మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గురువారం కనేకల్ మండ్నల కనేకల్ 16 వ అంగన్వాడీ కేంద్రంలో యాక్టివిటీ నిర్వహణలో భాగంగా "తక్కువ కొవ్వు మరియు చక్కెర వంటల ప్రదర్శన" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ, మన ఆహారంలో అధిక చక్కెర మరియు నూనె వాడకం వలన మధుమేహం, ఊబకాయం, హృదయ వ్యాధులు వంటి సమస్యలు వస్తున్నాయి. వీటిని నివారించాలంటే ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవర్చుకోవాలి. తక్కువ చక్కెర, తక్కువ నూనె వంటలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి" అన్నారు. అంగన్వాడీ వర్కర్లు జాగరితో చేసిన పాయసం, రాగి జావ, పండ్ల సలాడ్, తక్కువ నూనెతో చేసిన ఉప్మా, కూరగాయ సూప్ వంటి వంటలను ప్రదర్శించి, వాటి తయారీ విధానం మరియు పోషక విలువలను వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారం ఆరోగ్యమైన కుటుంబానికి పునాది. చక్కెర, నూనె తగ్గించడం మన జీవనశైలిలో ఒక మార్పు కావాలి అని సిడిపిఓ నాగమణి మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం భూసేకరణను ఆపాలి

**వైసిపి ఆధ్వర్యంలో ర్యాలీ**

**హిందూపురం అక్టోబర్ 9 ప్రభాతవార్త**



తాసిల్దార్‌కు వినతి పత్రం దృశ్యం

హిందూపురం మండలం చలివెందుల, రాచపల్లి, మినకుంటపల్లి, బాలంపల్లి, చెర్లోపల్లి, జంగాలపల్లి, మలుగూరు, బీరెపల్లి గ్రామాలలో రైతుల వద్ద నుండి బలవంతపు భూ సేకరణ ప్రక్రియను కూటమి ప్రభుత్వం వెంటనే ఆపాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఉదయం పట్టణంలో ఆయా గ్రామాల రైతులతో కలిసి వైసిపి ర్యాలీ నిర్వహించింది. ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి పెనుకొండ ప్రధాన రోడ్డు మీదుగా రెవెన్యూ కార్యాలయం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మహిళావిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, రాష్ట్ర అనుబంధం విభాగ నాయకులు, జిల్లా మరియు నియోజకవర్గ అనుబంధ విభాగ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, రైతులు, రైతు సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ

**హిందూపురం అక్టోబర్ 9 ప్రభాతవార్త**



ట్రోఫీని అందిస్తున్న ఆనంద్

ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూపురం మండలం సంతే బిదనూరు పంచాయతీ హనుమేపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. గురువారం జరిగిన ఫైనల్ పోటీలో హిందూపురం జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. రన్నర్స్ గా హనుమేపల్లి జట్టు నిలిచింది. విజేతలకు, రన్నర్స్ కు ఫౌండేషన్ చైర్మన్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ ట్రోఫీని, నగదును అందజేశారు. టోర్నమెంట్ ఆర్గనైజషన్ బాబు, రమేష్, సోము నిర్వహించారు. కాగా విన్నర్ ప్రైజ్ మనీ 10,000 రన్నర్ ప్రైజ్ మనీ 5,000 ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ అంజప్ప, రామకృష్ణ, శ్రీధర్, నారాయణప్ప, తుమకుంట మూర్తి, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ వెలుగు కార్యకర్తల వినతి

**కనేకల్ అక్టోబర్ 09 ప్రభాతవార్త**



ఏపీఎంకు అర్జీ సమర్పిస్తున్న వెలుగు సిబ్బంది

కనేకల్ మండల పరిధిలోని స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళ వారం తమ సమస్యలను పరిష్కరించాలని వెలుగు సిబ్బంది నిరసన వ్యక్తపరిచి ఏపీఎం కి వినతిపత్రం సమర్పించారు. గ్రామ సంఘాల ఆనిమేటర్లు సమావేశమయ్యారు. రాష్ట్ర యూనియన్ ఆదేశాల మేరకు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఏపిఎం ఆంజనేయులు, మండల తహసీల్దార్ బ్రహ్మయ్యకి విన్నవించారు. ఈ సందర్భంగా ఆనిమేటర్లు మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీ నుండి ఆన్లైన్ పనులను కొనసాగించడం కష్టమైందని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు తాము సహకరించలేమని తెలిపారు. వారు ప్రభుత్వాన్ని ఉద్దేశించి తక్షణం బకాయి వేతనాలు చెల్లించాలని, 5జీ మొబైల్ సిమ్ కార్డులు అందించాలనీ, ఆన్లైన్ పని భారాన్ని తగ్గించాలని, కనీస వేతనాలు చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, రెండు సంవత్సరాల శ్రీనిధి ఇన్సెంటివ్ ఇవ్వాలని, వివోఏల జీతాలు వ్యక్తిగత అకౌంట్లకు జమ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ వెలుగు కార్యకర్తలు గ్రామస్థాయి అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

## బోధనేతర పనులను బహిష్కరిస్తున్నట్లు ఎఈఓకు వినతి



ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఫ్యాప్టో నేతలు

**బెలుగుప్ప, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

అక్టోబర్ 7వ తేదీ విజయవాడ ధర్నా చౌక్‌లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన పోరుబాట" కార్యక్రమంలో బోధనేతర పనులను 2025 అక్టోబర్ 10వ తేదీ నుండి బహిష్కరించాలని, కేవలం బోధనకే పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు బెలుగుప్ప మండలంలోని ఫ్యాప్టో నాయకులు మండల ఎంఆర్సి కేంద్రంలో ఎం.ఈ.ఓ హరికృష్ణకికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉపాధ్యాయులకు బోధన సమయం తగ్గిపోయి తీవ్ర అలసట, ఆందోళనకు కారణమవుతున్నాయని ఫ్యాప్టో నేతలు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన ఫోటోల, పరీక్షల మూల్యాంకనానికి సంబంధించిన బాధ్యతలు మాత్రం నిర్వహిస్తామని మిగిలిన బోధనేతర కార్యక్రమాలు, ఎటువంటి గూగుల్ షీట్ నింపడాలు అదనపు విద్యా కార్యక్రమాలను మండలంలో కూడా బహిష్కరిస్తామని రాష్ట్ర శాఖ పిలుపుని యధాతతంగా అమలు చేస్తామని, మండల ఫ్యాప్టో నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు యు.శ్రీనివాసులు చెక్కే తిప్పేస్వామి, బి.తిప్పేస్వామి, హనుమంతనాయక్, సురేష్ కుమార్, ఓబుల్‌పతి, వజీర్ బాషా, బ్రహ్మానందరెడ్డి తదితర ఫ్యాక్టో నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలింపు టిప్పర్ సీజ్

**డి.హిరెహాళ్ అక్టోబరు 9 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా డి.హిరెహాళ్ మండలం నుండి కర్ణాటక ప్రాంతం బళ్లారికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం గ్రామ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా మండల పరిధిలోని హిర్దెహాళ్ వైపు నుండి టిప్పర్ రావడం జరిగిందని తనిఖీ చేయగా అందులో ఇసుక ఉన్నట్టు గుర్తించడం జరిగిందని ఆయన చెప్పారు. తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న కే ఏ 41డి 79 97, టిప్పర్ కు సంబంధించి ఎలాంటి బిల్లులు లేకపోవడంతో సీజ్ చేసి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై చెప్పారు.

# ప్రజలకు అందుబాటులోకిరాని జీఎస్టీ తగ్గింపు ధరలు..!

**- దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని పరిస్థితులు - సామాన్య మధ్యతరగతి ప్రజలకు లభించని ఊరట - దుకాణాల్లో పాత ధరలతోనే నిత్యవసరాల విక్రయాలు -ర్యాలీలు, ప్రదర్శనలతోనే సరిపెట్టుకుంటున్న దైన్యం -పట్టించుకోని కమర్షియల్ ట్యాక్స్, జీఎస్టీ అధికారులు**







ప్రభుత్వం సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో ప్రచారం చేస్తున్న కరపత్రాలు

**ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలో భాగంగా పన్నుల భారాన్ని తగ్గించినా క్షేత్రస్థాయిలో ధరలు మాత్రం తగ్గడంలేదు. గతనెల 22వ తేదీ నుండి నూతన పన్నులు అమలులోకి వచ్చినా ఇప్పటి కూడా నిత్యవసరాలు, మందులు, ఇతరత్రా వస్తువులను దుకాణదారులు పాత ధరలకే విక్రయిస్తూ వినియోగదారులను దోపిడి చేస్తున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని పరిస్థితులు నేడు నెలకొన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో ప్రతిరోజూ అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి మార్పు కనబడటంలేదు. పాలు, పాల ఉత్పత్తులు విక్రయించే డైరీలు, ఇటు సూపర్ మార్కెట్లు, మందుల దుకాణాలు, ఎలక్ట్రికల్ వస్తువుల షో రూమ్‌ల వద్ద నూతన ధరల పట్టికలు మచ్చుకైనా కనిపించడంలేదు. అయినా కమర్షియల్ ట్యాక్స్, జీఎస్టీ అధికారులు మాత్రం మాకేమీ పట్టలేదన్నట్టు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే... మొన్నటి వరకు దేశంలో జీఎస్టీ పన్నులు నాలుగు స్లాబులు 5, 12, 18, 28 శాతంగా అమలైన విషయం తెలిసిందే. గత నెలలో జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్‌లో కేంద్రం జీఎస్టీ పన్నులను 5, 18 శాతంగా రెండు స్లాబులుగా అమలు చేయాలని నిర్ణయించింది. మందులు, పాలు, పాల ఉత్పత్తులను పన్నుల నుండి పూర్తిగా మినహాయించారు. నిత్యవసరాలపై 12, 18శాతం ఉన్న పన్నులను 5 శాతానికి తగ్గించారు. దీంతో పన్నుల భారంతో సమతమతమైన సామాన్య మధ్య తరగతి ప్రజలు ఎంతో సంబర పడ్డారు. అయితే నేటికీ కూడా ఎక్కడా తగ్గిన జీఎస్టీ పన్నులకు అనుగుణంగా వస్తువుల ధరలు మాత్రం తగ్గకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఇది సూపర్ గిఫ్ట్ అని కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నాయిగాని క్షేత్రస్థాయిలో ధరలు తగ్గించని వ్యాపారులు, సంస్థలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఉదయం నిద్రలేచినప్పటి నుండి ప్రతి కుటుంబానికి అవసరమయ్యే తాజా పాలు, గుడ్లు, పెరుగు, ప్యాక్ చేయని ఆహార ధాన్యాలు వంటి ముఖ్యమైన వస్తువులు, విద్యా, ఆరోగ్య సేవలను జీఎస్టీ నుండి పూర్తిగా మినహాయించారు. వంట నూనెలు, గృహోపకరణాల ఎల్‌పీజీ, ప్యాక్ చేసిన ఆహారాలు, సబ్బులు, టూత్ పేస్టులు, ముఖ్యమైన మందులు వాటిపై పన్నును 5 శాతానికి తగ్గించారు. ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, అనేక వాహనాలు, చిన్నకార్లు, మోటారు సైకిళ్ళు వంటి వాటిపై పన్నును 18శాతానికి తగ్గించారు. అయితే నేటికీ నిత్యవసరాలు, పాలు, పాల ఉత్పత్తుల ధరలు తగ్గకపోగా ఇదిమని అడితే మా వద్ద ఇంతే ఇష్టముంటే కొనండి లేకుంటే వెళ్లిపోండని వ్యాపారస్తులు వినియోగదారులపట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారు. అవగాహన ర్యాలీలు, ప్రదర్శనలపై పెడుతున్న దృష్టి క్షేత్రస్థాయిలో ధరలు తగ్గాయా లేదా అన్న విషయమై పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అప్పుడే ప్రయోజనం చేకూరుతుందని ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత గర్భ కోశ వ్యాధి చికిత్సా శిబిరం

**- 64 పశువులకు చికిత్స అందించిన వైద్యులు**

**బెలుగుప్ప, అక్టోబర్ 9 ప్రభాతవార్త**



పశువులకు వైద్య చికిత్సలు నిర్వహిస్తున్న డాక్టర్లు

బెలుగుప్ప మండలం గంగవరం గ్రామంలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశు గణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరము నిర్వహించారు. ఈ శిబిరంలో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహణాధికారి డాక్టర్ వెంకటేష్, డా.శైలజా, సింగనమల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం, గంగవరం పశు వైద్యాధికారి డాక్టర్ మంజునాథ్, పశు ఘనాభివృద్ధి సంఘం డాక్టర్ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి సంఘం వారు రూ.25 వేల మందులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ.. ఈ ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ మందులను ఉచితంగా ఉపయోగించుకోవాలని పాడి రైతులను కోరడం జరిగినది. డా.శైలజా మాట్లాడుతూ.. ఏడాదికి ఒక దూడ పుట్టాలంటే పాడి పసువు ఈనిన 45 నుండి రోజులలోపు ఎద సూది వేయించాలని రైతులకు సూచించారు. సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం గారు మాట్లాడుతూ.. కేవలం పెయ్య దూడలు మాత్రమే పుట్టే వీర్యం అందుబాటులో ఉందని, ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తూ ఉందని, కాబట్టి రైతులందరూ ఉచితంగా దీనిని వినియోగించుకోవాలని సూచించడం జరిగినది. డా.మంజునాథ్ మాట్లాడుతూ.. ఎదకు రాని పశువులను, ఎన్నిసార్లు ఎదసూది వేసినా కట్టని పశువులను ఈ శిబిరమునకు తీసుకొని వచ్చి వైద్యం చేయించు కోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా దాదాపు 64 పాడిపశువులకు ఉచిత గర్భకోశ చికిత్సలు నిర్వహించారు. అనంతరం పశువులకు తగిన మందులు ఉచితంగా సరఫరా చేశారు. ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవడానికి పాడి రైతులు తమ పాడిపశువులను పెద్ద సంఖ్యలో వైద్య శిరానికి తీసుకొని వచ్చి వైద్యం చేయించుకున్నారు. సహాయ సంచాలకులు డా.పద్మనాభం, పశు వైద్యాధికారి డాక్టర్ జె.శ్రీనాథ్ పశువులకు గర్భ కోశ పరీక్షలు నిర్వహించి గర్భ కోశ చికిత్సలు చేశారు. పశువులకు పిడుదుల నివారణ కొరకు ఉచితంగా ఎంఎస్‌డి ఫార్మాస్యూటికల్ కంపెనీ నుండి నారాయణస్వామి పాల్గొని పిడుదులు, గోమార్లతో బాధపడుతున్న పశువులకు ఉచితంగా పిడుదుల మందును స్ప్రే చేశారు. డాక్టర్స్ ఫార్మాస్యూటికల్ కంపెనీ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్స్ మారుతి, ఎం.ఎర్రిస్వామి, రవికుమార్, అనిల్‌కుమార్, కె.మారుతి, ఎం.నాయక్, గోపాలమిత్రలు, పెద్దన్న పాల్గొన్నారు.



వైద్య శిబిరానికి తమ పశువులను తీసుకొని వచ్చిన రైతన్నలు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దారు అనిల్‌కుమార్



హాజరు పట్టిక పరిశీలిస్తున్న తహశీల్దారు అనిల్‌కుమార్

**బెలుగుప్ప, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా మండల తహశీల్దారు అనిల్‌కుమార్ తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా హాజరు పట్టికను పరిశీలించి 18 మందిలో ముగ్గురు గైర్హాజరు కావడంతో వారికి షోకాజు నోటీసులు జారీ చేస్తున్నట్లు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ఆరోగ్య కేంద్రానికి సరైన సమయంలో వచ్చి రోగులను మర్యాదగా మాట్లాడి, వారికి సరైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. ప్రతిరోజు హాజరు పట్టికలో తప్పనిసరిగా సంతకాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఓ పద్మావతి, ఎంపిహెచ్ఈఓ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ వెంకటరమణ, పిహెచ్ఎన్ సరోజమ్మ, స్టాఫ్ నర్సు భాగ్యమ్మ, నర్సులు గంగమ్మ, సౌజన్య, విఆర్ఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## 5,157 టీఎంసీలకు చేరిన పీఏబీఆర్ నీటిమట్టం..!

**-డ్యాంలోకి 820 క్యూసెక్కుల మేర కొనసాగుతున్న ఇన్‌ఫ్లో**

**-ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభమైన విద్యుత్ ఉత్పత్తి**

**-రోజుకు 3 మెగావాట్లు విత్యుత్ ఉత్పత్తి జరుగుతున్న వైనం**

**ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త**



నీటిమట్ట 435 అడుగుల చేరినట్లు చూపించే మీటర్



విద్యుత్ ఉత్పత్తిను పరిశీలిస్తున్న అధికారులు

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు సాగు, తాగునీటిని అందిస్తున్న డాక్టర్ కె.ఎస్.పెన్న అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్)లో నీటి మట్టం గురువారం నాటికి 5,157 టీఎంసీలకు చేరింది. డ్యాం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మిదేవి, రేణుక తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...ఆగస్టు 1వ తేదీ నుంచి డ్యాంలోకి బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి జలాశయం నుంచి కృష్ణా జలాలు చేరుతుండగా అదేనెల 2వ తేదీ నుంచి ఉరవకొండ మండలం మోపిడి గ్రామంవద్దగల హెచ్ఎల్‌సీ లింక్ ఛానల్ నుంచి తుంగభద్ర జలాల చేరిక మొదలైన విషయం తెలిసిందే. పీఏబీఆర్ జలాశయం నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు (443.000 మీటర్లు) కాగా ప్రస్తుతం 5.157 టీఎంసీలకు (435.400 మీటర్లు) చేరిందని వారు తెలిపారు. డ్యాంలోకి హెచ్ఎల్‌సీ ద్వారా మోపిడి లింక్ ఛానల్ నుండి తుంగభద్ర జలాలు 210 క్యూసెక్కులు, హంద్రీనీవా కాలువ ద్వారా జీడిపల్లి జలాశయం నుండి కృష్ణా జలాలు 610 క్యూసెక్కులు చేరుతున్నాయన్నారు. డ్యాం నుండి కుడి కాలువ 35 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తికు 835 క్యూసెక్కులు, తాగునీటి అవసరాలకు 55 క్యూసెక్కులు, గ్యాలరీ/ఎవబరేటింగ్ లాస్ 25 క్యూసెక్కులు తదితరాలు కలిపి 950 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో కొనసాగుతోందని వివరించారు. ఇదిలా ఉండగా డ్యాంలో విద్యుత్ ఉత్పత్తి సైతం ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభంకాగా ప్రస్తుతం రోజుకు 3 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందని సంబంధిత అధికారుల ద్వారా తెలుస్తోంది.

## రైతులతో కలిసి బీడీపీ కాలువ పనులు పరిశీలన చేసిన రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ నీలస్వామి

**శరవేగంగా బీటీపి కాల్వపనులు**

**బీడీపీ కాల్వ పనులు పూర్తి చేసేది సురేంద్రబాబు**

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 9 ప్రభాతవార్త**



కాలువ పనులను పరిశీలిస్తున్న కురువ నిలస్వామి

బ్రహ్మసముద్రం మండలం పడమటి కోడిపల్లె వద్ద బిటిపి కాలువ పనులను సోమవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర కురవ కార్పొరేషన్ డైరెక్టర్ నీల స్వామి అన్నారు. ఐదు సంవత్సరాల ఎంపీగా ఉండి ఉషాశ్రీ చరణ్ కు భయపడి కళ్యాణదుర్గం వైపు కన్నెత్తి చూడని తలారి రంగయ్య అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు కళ్యాణదుర్గం అభివృద్ధి కోసం అహర్నిశల పాటుపడుతున్న సురేంద్రబాబు పై బురదజల్లే తలారి రంగయ్య ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుస్తుందని అన్నారు అనంతరం రైతులతో కలిసి కాల్వపనులు పరిశీలించి రైతుల వారి మాటల్లోనే కాల్వపనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకుని కాల్వపన్నులు పూర్తి చేయడమే ఎమ్మెల్యే లక్ష్యమని రైతులకు వివరించారు.

## మందులపై జీఎస్టీ తగ్గుదల

**గుమ్మఘట్ట అక్టోబర్ 09 ప్రభాతవార్త**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జీఎస్టీ పై అవగాహన

గుమ్మఘట్ట మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం జీఎస్టీ తగ్గుదల ఆరోగ్య శాఖకు సంబంధించిన మందులపై జీఎస్టీ తగ్గుదల గురించి మరియు ఆరోగ్య జీవిత బీమా పై జిఎస్టి గురించి ప్రాణాంతక వ్యాధుల మందులపై ఎలాంటి జీఎస్టీ లేదని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జయరాములు సూపర్ వైజర్ ఆదిబయమ్మ ఏఎన్ఎంలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

03ATP09_03ATP09.qxd 09-10-2025 PM 10:55 Page 1



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



జిల్లా కలెక్టర్‌కు జ్ఞాపికను అంద జేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ఇటీవల అనంతపురం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఓ.ఆనంద్‌ను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని ఆయన ఛాం బర్‌లో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ దృష్టికి నియోజకవర్గ పరి ధిలోని పలు సమస్యలను, చేపట్ట వలసిన అభివృద్ధి, పేదల ఇళ్ల నిర్మాణాలు, నూతన పెన్షన్లు, సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, రైతులకు సా గు, తాగునీరు సమస్యల గురించి, ప్రకృతి వైప రిత్యాలకు, పంటలు దెబ్బతిన్న రైతులకు అందాల్సిన పరిహారం గురించి ఆయనతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చర్చించారు.

## పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలు బహిష్కరణ

### - జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్
### - సెక్రటరీ జనరల్ పురుషోత్తం



మెమోరాండం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రట రీ జనరల్ పురుషోత్తం ఆధ్వర్య ంలో కార్యవర్గ సభ్యులతో కలిసి అనంతపురం జిల్లా కలెక్టర్‌కి రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు అక్టోబర్ 10 నుండి జిల్లాలోని అ న్ని పాఠశాలల్లో బోధనేతర పను లను బహిష్కరిస్తున్నామని మెమొ రాండం సమర్పించడం జరిగింది. రేపటినుండి పాఠశాలల్లో ఉపాధ్యా యులు కేవలం ఉపాధ్యాయుల హాజరు, పిల్లల హాజరు, మధ్యాహ్న భోజనం పనులు, పరీక్ష ల నిర్వహణ మూల్యాంకనం, బోధన వంటి పనులు మాత్ర మే చేస్తారని మిగి లిన బోధనేతర పనులన్నీ బహిష్కరిస్తున్నామని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మ న్ శ్రీనివాస్ నాయక్, సెక్రెటరీ జనరల్ పురుషోత్తం, జిల్లా ఫ్యాప్టో నాయ కులు రత్నం, రమణ రెడ్డి, సిరాజ్, రామాంజనేయులు, గోపాల్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, సూర్యుడు, ఫణి భూషణ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

### - డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్



జిఎస్‌టి కరపత్రాలు విడుదల చేస్తున్న వైద్య సిబ్బంది

శింగనమల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో గురువారం సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవిం గ్స్‌పై డిప్యూటీ ఎంపిడిఓ విజయ్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరే షన్ డైరెక్టర్ ఆదినారాయణ, టిడిపి నాయకుడు సి.వెంకటేష్, హెచ్‌ఓ గంగాధర్, పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి హాజరై ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. ప్రాణాదార మం దులు హెచ్‌ఐవి, ఎయిడ్స్, క్యాన్సర్, టిబి మందులపై గతంలో ఉన్న 12 శాతం జిఎస్‌టి పూర్తిగా తగ్గించడం, ఆరోగ్య భీమాపై గతంలో ఉన్న 18 శాతం జిఎస్‌టి పూర్తిగా తొలగించడం, అన్ని రకాల మందులు, వివిధ వైద్య పరికరాలపై ఉన్న 12 లేదా 18 శాతం జిఎస్‌టి 5కు తగ్గించడం జరిగిందని ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఆర్థిక భారాన్ని తగ్గించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, షేక్షావలి, డీలర్ సత్తి, టిబి సూపర్‌వైజర్ ఉమాదేవి, సూపర్‌వైర్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రేసి లలిత, నాగమ్మ, రాజు, హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు ఖతార్‌లోని దోహాలో హోం కేర్ నర్సు ఉద్యోగ అవకాశాలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన మైనార్టీ యువతీ యువకులకు ఖతార్‌లోని దోహాలో హోం కేర్ నర్సు ఉద్యోగాలకు ఉమ్మడి జిల్లాల మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు, జైనులు) దరఖాస్తు చేసుకోవాలని కార్యనిర్వహణాధికారి ఎ.జగన్‌మోహన్‌రావు తెలియజేశారు. అభ్యర్థి వయస్సు 21 నుంచి 40 సంవత్సరాలు నిండి ఉండాలి, బియస్‌సి, జియన్‌ఎం నర్సింగ్ పూర్తి చేసి ఉండాలి, కనీసం 2 సంవతసరాలు అనుభవం, ఆధార్‌కార్డు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను ఈ నెల 12లోగా కార్యాలయంలో అందించాలని ఇతర సమాచారం కొరకు 9849901138, 9949910415, 9160776077కు సంప్రదించాలని కోరారు.

## ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్-2025

### - శనివారం సాయంత్రం 5 గంటలకు మీ జీ తెలుగులో..!

అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ రెండు దశాబ్దాలుగా విజయ వంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. అచంచలమైన అంకిత భావంతో అలరిస్తూ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు ఎదుగుదల కొనసాగుతూనే ఉంది. జీ తెలుగు ఉన్నతికి కృషి చేస్తున్న ప్రతి భావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాత లకు ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డులను ప్రదానం చేస్తూ అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ప్రోత్సహిస్తోంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవ త్సరం వసుధైవ కుటుంబం నేపథ్యంతో మరింత వైభవంగా జరుగ నుంది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1 రెడ్ కార్పెట్ పై బుల్లితెర తారలు, వెండితెర ప్రముఖుల సందడి అక్టోబర్ 10 శుక్రవారం సాయంత్రం 5 గంటలకు, ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మొదటి భాగం, అక్టోబర్ 11 శనివారం సాయంత్రం 5 గంటలకు మీ జీ తెలుగులో.. తప్పక చూడండి. జీ తెలుగు ఇరవై సంవత్సరాల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఈ ఏడాది జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 వేడుక ఆసక్తికరంగా సాగనుంది. అక్టోబర్ 10, శుక్రవారం సాయం త్రం 5 గంటలకు ప్రసారం కానున్న రెడ్ కార్పెట్ కార్యక్రమంలో అందంగా ముస్తాబైన టాలీవుడ్ తారలు, ప్రముఖులు, బుల్లితెర నటీనటులు, ప్రత్యేక అతిథులు సందడి చేయనున్నారు. అంగరంగ వైభవంగా జరగనున్న జీ తెలు గు కుటుంబం అవార్డ్స్ కార్యక్రమం మొదటి భాగానికి ఎనర్జిటిక్ యాంకర్స్ ప్రదీప్ మాచిరాజు శ్రీముఖి వ్యాఖ్యాతలుగా వ్యవహరించను న్నా రు. ప్రదీప్ కామెడీ పంచ్లు, శ్రీముఖి ఆకట్టుకునే మాటల కలబోతతో ఈ కార్యక్రమం ఆహ్లాదభరితంగా సాగనుంది. జీ తెలుగు నటీనటులు తమ సీరియల్ కుటుం బాలతో కలిసి వేదికపైకి రావడంతో ఈ కార్యక్రమం ప్రారంభ మవుతుంది. ప్రదీప్, శ్రీముఖి వారిని పరిచ యం చేస్తూ వారు నటి స్తున్న సీరి యల్స్ కథల నేపథ్యాన్ని వివరి స్తూ ప్రేక్షకు లను అలరి స్తారు. అదు ్భతమైన ప్రదర్శ నలు, అలరించే కామెడీ పంచుల తో సాగే ఈ కార్యక్ర మంలో హీరో శ్రీకాంత్ కళ్లకు గంతలు కట్టుకుని తన సౌందర్య లహరిని వెతుకుతాడు. అందరు అమ్మా యిల మధ్య ఉన్న తన భార్య ఊహని కనిపెట్టి అందరినీ ఆశ్చర్యపరుస్తాడు. జీ తెలుగు సీరియల్ హీరోయిన్లు వారికి పలు బహు మతులు అందిస్తారు. అంతేకాదు, శ్రీకాంత్ 90వ దశకంలో తనతో నటించిన హీరోయిన్లు లయ, ఇంద్రజ, రాశి, లైలా, ఇతరులతో కలిసి డాన్స్ చేసి అలరిస్తారు. ప్రముఖ నటుడు అలీ, ఇంద్రజ తమ ఫేమస్ సాంగ్ నీ జీను ప్యాంటు చూసి బుల్లెమ్మో పాటకు మరోసారి జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేదికపై నర్తించి అందరినీ జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తారు. సీరియల్ హీరోహీరో యిన్లు చేసిన అద్భుతమైన డాన్స్ ప్రదర్శ నలు, అవార్డ్స్ అందు కున్న అనంతరం పలువురు నటీనటులు చేసే భావోద్వేగభరిత ప్రసంగాలు ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుంటాయనడం లో ఎలాంటి సందేహం లేదు. అద్భు తమైన ప్రదర్శనలతో వినోదంగా సాగే ఈ కార్యక్రమంలో మీ అభిమాన నటులు ఏ అవార్డు గెలుచుకున్నారో తెలుసుకోవాలంటే మిస్ అవకుండా చూడాల్సిందే.



జీ తెలుగు కుటుంబం అవార్డ్స్-2025 పోస్టర్

## విద్యార్థులపై కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల ఒత్తిడిని అరికట్టాలి

### ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న కళాశాలపై ఆర్ఐఓ చర్యలు తీసుకోవాలని

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ఐఓ కార్యాలయం వద్ద ధర్నా

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ఉన్నటువంటి జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి ఆర్ఐఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గిరి మాట్లాడుతూ.. ఇంటర్మీ డియట్ బోర్డు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష తేదీలను ఖరారు చేసి పరీక్ష ఫీజు కట్టించుకోవడానికి సర్క్యులర్ జారీ చేసింది దీన్ని అవకాశంగా తీసుకున్న అంతపురం జిల్లాలో ఇంటర్మీడియట్ కళాశాల యాజ మాన్యం విద్యార్థులను తల్లిదండ్రులను మానసిక వేధింపులు గురి చేయడం ప్రారంభించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై కేవలం నాలుగు నెలలు మాత్రమే అయింది, అయితే కళాశాల యాజమాన్యం మొత్తం ఫీజులో 80 శాతం ఫీజు చెల్లిస్తే పరీక్ష ఫీజు అనుమతిస్తాం ప్రాక్టికల్స్ సంబంధించిన రికార్డులు ఇస్తాం మొత్తం ఫీజులో 80శాతం చెల్లించకపోతే పరీక్ష ఫీజుకు అనుమతించం అని విద్యార్థు లకు తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్య హుకుమ్ జారీ చేస్తున్నార న్నారు. ఇప్పటికైనా ఆర్ఐఓ స్పందించి విద్యార్థుల్ని మానస ికంగా వేధింపులు గురి చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు దగ్గరికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వాస్తవ మైన విషయాలను తెలు సుకొని కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను తల్లిదండ్రులను కలుపుకొని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని సందర్భంగా వారు హెచ్చరించారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి భరోసా కల్పించిన ప్రభుత్వం

### - అవగాహన కార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, అక్టోబర్ 09 ప్రభాతవార్త

జీఎస్టీ సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న భాతర ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతి కుటుంబానికి భరోసా కల్పి స్తున్నారని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల అదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు స్థానిక కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ నందు గురు వారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవిం గ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ అమలుతో ప్రజ లకెంతో మెలు చేకూరుతుందని తెలిపారు. జీఎస్టీలో స్లాబుల తగ్గింపు ద్వార ప్రజలు నిత్యం ఉపయోగిస్తున్న టూత్ పేస్టు నుండి ఏసి, రైతులు విని యోగించే సాగు పరికరాలు, ట్రాక్టర్, ఇతరత్ర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయ న్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే ఔషదాలు జీఎస్టీ నుండి మినహా యించారంటూ వీటన్నింటినీ ప్రతిఒక్కరికీ తెలియజేసి వాటి లబ్దిని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా నెల రోజులపాటు అవగాహన కార్యక్ర మాలను చేపడుతున్నట్లు వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవి ంగ్స్‌తో పేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిందన్నారు. అనం తరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పోస్టర్లను ప్రదర్శిస్తూ ఔషదాలపై జీఎస్టీ తగ్గింపు కారణ ంగా ప్రజలకు ఉపయోగం కలుగుతుందని తెలియజేస్తూ ఏయే మందులపై ఎం తమేర డబ్బు ఆదా అవుతుందో ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడిం చారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, సీహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతన్న ఎంపిడిఓ తేజోష్ణ



పోస్టర్లను ప్రదర్శిస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ.

## మెగా డీఎస్సీ ఎస్జీటీ టీచర్లకు కౌన్సిలింగ్



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మెగా డీఎస్సీ25లో ఎంపికై శిక్షణ పొందుతున్న ఎస్జిటి టీచర్లకు పాఠశాలలు కేటాయించడానికి గురువారం రాత్రి నుండి మ్యానువల్‌గా కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు సెంటర్లలో శిక్షణ పొందుతున్న 748 టీచర్లలో 167 మంది ఎస్జిటి టీచర్లకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో మ్యానువల్‌గా కౌన్సిలింగ్‌ను అర్ధరాత్రి వరకు నిర్వహించారు. కొత్త టీచర్లు కోరుకున్న పాఠశాలలను ఎంపిక చేసుకున్నారు. కౌన్సిలింగ్ ముగిసిన తర్వాత ఆర్డర్స్ అందజేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. అదేవిధంగా 581 మంది స్కూల్ అసిస్టెంట్లకు పాఠశాలలు కేటాయించడానికి గురు, శుక్రవారం రెండు రోజులు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవడానికి అవకాశం ఇచ్చామన్నారు. వెబ్ ఆప్షన్లు ముగిసిన తర్వాత ఆన్లైన్లోనే ఆర్డర్స్ జనరేట్ అవుతాయని తెలిపారు. శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగుస్తుందన్నారు.

## కళాశాలకు పుస్తకాల వితరణ



పుస్తకాలు వితరణ చేసిన వ్యక్తిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళా శాలలో పూర్వ విద్యార్థి, ఉరవ కొండ ప్రభుత్వ డిగ్రీ కళాశా ల రిటైర్డ్ ప్రిన్సిపల్ డా.ఆర్. రామచ ంద్రమూర్తి రసాయన శాస్త్ర విభా గానికి 110 పుస్తకాల ను వితరణ గావించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పద్మ శ్రీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సహదే వుడు, అలుమ్ని సెక్రెటరీ డా.యో గీశ్వరనాయుడు, రసా యన శాస్త్ర విభాగా ధిపతి యు. శివరాం, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పుస్తకదాత రామచంద్ర మూర్తిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ పుస్తకాలను చక్కగా వినియోగించుకోవాలని కోరారు.

## పేదలకు ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పేదలకు ఆపద కాలంలో ఆపన్న హస్తం సిఎం రిలీఫ్ ఫండ్ అని శింగన మల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పేదలకు రూ.16,61,086 సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మట్లగొంది అనిల్‌కుమార్, ఉల్లికంటి పల్లి చలమయ్యలు పాల్గొన్నారు.

## పెండింగ్ ఐహెచ్‌ఎల్ బిల్లులు పంపిణీ

### - హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు




ఐహెచ్‌ఎల్ బిల్లులు అందిస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో 2014 నుంచి 2018 వరకు పెండింగ్‌లో ఉన్న ఐహెచ్‌ఎల్ బిల్లులు గురు వారం పంపిణీ చేసినట్లు హౌ సింగ్ ఏఈ శ్రీనివాసులు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్ మాట్లా డుతూ..గతంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మండల వ్యాప్తంగా 38 మంది లబ్దిదారులకు ఐహెచ్‌ఎల్ బిల్లు లు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కృషితో నేడు (గు రువారం) ఒక్కొక్కరికి రూ.2260 నగదును పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్ రమేష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఆలూరు సాంబశివారెడ్డి



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

భీమవరంలో మాజీ ఎమ్మెల్యే, నర్సాపురం వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్‌రా జు కుమారుడి వివాహ వేడుకకు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి హాజరైన నూతన వధువరులను ఆశీర్వదించారు.

## మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వలన బోధనా సమయం హరించుకుపోతోంది - ఫ్యాప్టో నేతలు




మాట్లాడుతున్న ఫ్యాప్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మితిమీరిన బోధనేతర కార్యక్ర మాల వలన బోధనా సమయం హరించుకు పోతోందని ఫ్యాప్టో నాయకులు రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ఉపాధ్యా యులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని పలు ధఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా, ఏమాత్రం పట్టించుకోనందున అక్టోబర్ 7వ తేదీ విజయవాడ ధర్నా చౌక్‌లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన పోరు బాట" కార్యక్రమంలో బోధనేతర పనులను 2025 అక్టోబర్ 10వ తేదీ నుండి బహిష్కరించాలని, కేవలం బోధనకే పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసిన విషయాన్ని తమరి దృష్టికి తీసుకు వస్తున్నాము. ఈ కార్యక్రమంలో నగర ఫ్యాప్టో నాయకులు శ్రీనివాసులు, ఓబులేసు, నారానా యక్, ఫణిభూషణ్, తులసి రెడ్డి, జనార్ధన్ ఆదిశేషు, భాగ్యరాజు, యుగం ధర్, గోవర్ధన్, విరుపాక్షి గౌడ్, మల్లికార్జున, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు

### - ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

జిల్లాలోని అత్యధిక ప్రైవేటు అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలలో దసరా సెలవుల తరువాత కళాశాలకు వచ్చిన విద్యార్థులను కళాశాల ఫీజు కడితేనే కళాశాలలోనికి అనుమతిస్తామని విధ్యార్థులు, తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారని, పరీక్ష ఫీజు కట్టించుకోవడం లేదని ఇంటర్మీడియట్ విద్యామండలి సూచించిన పరీక్ష ఫీజు కన్నా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చుచున్నవి. ఆవిధముగా చేసిన యెడల సంబందిత జూనియర్ కళాశాలలపై వెంటనే ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయుటకు సిఫారసు చేయబడును. కావున జిల్లాలోని ప్రైవేటు అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధ్యార్థుల కళాశాల ఫీజు కట్టకున్నా కళాశాలలోనికి అనుమతించాలని, పరీక్ష ఫీజు కట్టించుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి చేయకూడదని, ఇంటర్మీడియట్ విద్యామండలి సూచించిన పరీక్ష ఫీజు కన్నా అధిక ఫీజు వసూలు చేయరాదని ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంక టరమణ నాయక్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా పదోన్నతి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో పర్యవేక్షకులుగా పనిచేస్తున్న డి.సురేష్ కు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ కర్నూలు జిల్లాకు బదిలీ చేస్తూ గురువారము ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు, వార్డెన్లు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయన 2000 సంవత్సరం ఏప్రిల్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో దాదాపు మూడేళ్ల పనిచేశారు. అప్పుడు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు కూడా అందుకున్నారు. ఆ తర్వాత 2014లో పర్యవేక్షకులుగా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆ తర్వాత 2022లో అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడ రెండుసార్లు ఉత్తమ పర్యవేక్షకులుగా అవార్డులు అందుకున్నారు. ఆ తర్వాత ఈ ఏడాది జూన్ లో అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గా ఈనెల 9న పదోన్నతి పొందారు. ఆయన త్వరలో రిలీవ్ అయ్యి కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గా జాయిన్ కానున్నారు. ఆయనకు ఇంకా ఆరేళ్ళు సర్వీసు ఉంది.



డీటీడబ్ల్యూఓగా పదోన్నతి పొందిన డి.సురేష్

## వ్యక్తి అదృశ్యం

### - శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్

శింగనమల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామానికి చెందిన లేట్ వీర పాపన్న కుమారుడు కాయల ఆదెప్ప కనిపించడం లేదని శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ సెప్టెంబర్ 19వ తేది ఉదయం 7:30 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి మరల తిరిగి రాలేదని, ఎవరైనా ఇతని ఆచూకీ తెలిసిన యెడల నెంబర్లు శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్ సెల్ 9346010580, శింగనమల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కౌల్టయ్య 9346010558, కుమారుడు సతీష్ 9491944240కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



కాయల ఆదెప్ప (ఫైల్‌ఫోటో)

04ATP09_04ATP09.qxd 09-10-2025 PM 10:59 Page 1



# పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిరోజూ తాగునీటి సరఫరా జరుగాలి

## - ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త
ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ పట్టణంతోపాటు అన్ని గ్రామాలకు ప్రతిరోజూ తాగునీటి సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం ఆయన అనంతపురం రాంనగర్‌లోగల తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో తాగునీటి సరఫరాపై ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు, డీఈఈ అంజుమన్ సఫ్రీన్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవ కొండ పట్టణంలో ప్రతిరోజూ అన్ని ప్రాంతాలకు తాగునీటిని నిర్ణీత సమ యంలో సరఫరా అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరాకు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసే సమయంలో అవసరమైన పైప్‌లై న్లు, ఓహెచ్ఎస్ఆర్‌లు, కుళా యిలు తదితర అన్ని అంశాలను పొందుపరుస్తూ సమగ్రంగా నివేదిక తయారు చేయాలని ఆదే శించారు. ఉరవకొండ మండలం నింబ గల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు లను పూర్తిగా నింపడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా విద్యు త్‌శాఖ అధికారులతో సమన్వ యం చేసుకొని ట్రాన్స్‌ఫా ర్మర్లను ఏర్పాటు చేసు కోవాల న్నారు. ఎట్టిపరి స్థితు ల్లోనూ పట్టణ, గ్రామీణ ప్రాం తాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.


ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడుతున్న ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

# నూతన జిల్లా కలెక్టర్ కు ఏపీయూడబ్ల్యూజే శుభాకాంక్షలు

## రాయదుర్గంలో ఈనెల 17,18 తేదీల్లో జర్నలిస్టుల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ను ఆహ్వానించిన నేతలు

అనంతపురం కల్చరల్,, అక్టోబర్ 9, (ప్రభాతవార్త )
అనంతపురం నూతన జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఓ.ఆనంద్ ను గురువారం సాయంత్రం "ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్" (ఏపీయూడబ్ల్యూజే) అనంతపురం జిల్లా శాఖ కార్య నిర్వాహక వర్గ నాయకులు, రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు పూల బొకేని అందజేసి శుభాకా ంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గా మీరు బాధ్యతలు చేపట్టిన వెంటనే మార్పు కనిపిస్తుందని, జిల్లా అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజే నేతలు విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో ఈ నెల 17, 18వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ, ఏపీయూడబ్ల్యూజే సంయు క్తంగా అనంతపురం జిల్లా రాయ దుర్గంలో గ్రామీణ జర్నలిస్టుల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణా కార్యక్రమాలు ప్రారం భోత్సవానికి రావాల్సిందిగా యూనియన్ నాయకులు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి అయూఫ్, జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు, వార్త బ్యూరో ఇన్చార్జి రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేపీ. కుమార్, చలపతి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు రసూల్, ఆమ్లా , ఈపిడబ్ల్యూజే జిల్లా కోశాధికారి చౌడప్ప, సభ్యులు బివి.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు పూల బొకే అందజేస్తున్న ఎపియుడబ్ల్యూజె నాయకులు


కలెక్టర్‌ను జర్నలిస్టుల శిక్షణా తరగతులకు ఆహ్వానిస్తున్న దృశ్యం

# గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు సహకరించండి

## - గ్రంథాలయ సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలి - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త
జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు అన్ని విధాలతోడ్పాటు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ కోరారు. గురువారం ఉదయం అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో అనంతపురం ఉమ్మడి జిల్లాల 2025-26 వార్షిక బడ్జెట్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంధాల సంస్థ పర్సన్ ఇంచార్జ్ శివ్ నారాయన్ శర్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 61 గ్రంథాలయాల ద్వారా ప్రజలకు, పాఠకులకు సేవలు అందించడం జరుగుతున్న నేపథ్యంలో దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి గ్రంథా లయాలను అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా దత్తత తీసుకోవచ్చునని కోరారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు నిధులు సమకూర్చిన దాతల యొక్క పేర్లను గాని లేదా వారు సూచించిన పేర్లను సంబంధిత గ్రంథాలయాలకు నామకరణం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో తన వంతుగా కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రంథాలయాల్లో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగ సిబ్బందిలో సమన్వయం కొరవడినదని గుర్తించడం జరిగిందని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. గ్రంథాలయాలు నేటి సమాజంలో ఎంతో కీలక పాత్ర వహిస్తున్నాయని ప్రజలకు, విద్యార్థులకు, పాఠకులకు నిరుద్యోగ యువతకు ఎంతగానోదోహదపడుతున్నాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయాల వార్షిక ఆదాయ వ్యయములు గురించి కూడా జాయింట్ కలెక్టర్ సమావేశంలో సమీక్షించారు. 2025-26వార్షికసంవత్సరమునకు సంబంధించి మొత్తం రూ.17.12 కోట్ల బడ్జెట్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. రాజా రామ్మోహన్‌రాయ్ లైబ్రరీ నిధులను తెప్పించి సిబ్బంది జీతభత్యాలు ఇతర మంజూరు, గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామ న్నారు. అలాగే గ్రంథాలయాల్లో మరమ్మత్తులు వస్తు సామాగ్రి, మరు గుదొడ్ల నిర్మాణం నిరుద్యోగ యువతకు అవసరమైన పోటీ పరీక్షల మెటీరి యల్ ను తెలుగు మరియు ఇంగ్లీష్ భాషల్లో ఉన్న పుస్తకాలను ఎంపికచేసి ఆయాగ్రంథాలయాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రస్తుతం గ్రంథాలయాల అభివృద్ధికి రూపొందించిన వార్షిక ప్రణాళిక నివేదికపై ఒక సందర్భంలో జాయింట్ కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్, విద్యాశాఖ అధికారి జిల్లా పం చాయతీ అధికారి వారిని సమ న్వయం చేసుకొని బడ్జెట్ రూ పొందించాలన్నారు. జిల్లాలో ని శిథిలావస్థకు చేరుకున్న గ్రం థాలయాల స్థానంలో కొత్త వాటి భవనాల నిర్మాణాలకు తగి నప్రణాళికను రూపొందిం చాలని ఆదేశించారు జిల్లాలోని ప్రతి గ్రంథాలయాల దగ్గర క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేసి గూగుల్ ఫామ్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని గ్రంధాలయ ఉద్యోగ సిబ్బంది పనితీరుపై కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని ఆదేశించారు. ఇందులోవచ్చే అభిప్రాయాలను నేరుగాతనకుతెలి యజేయాలని ఆదేశించారు. రాజా రామోహన్ రాయ్ లైబ్రరీ నిధులతో గ్రంథాలయ పుస్తకాలను పాఠకుల సౌకర్యార్థం తెప్పించాలని ఇందుకు ఉన్నతాధికారులతో తాను కూడా సంప్రదించి నిధులు అనుమతులు వచ్చే విధంగా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. రానున్న సమావేశంలో సమగ్ర వివరాలతో కూడి న నివేదికను ముందస్తుగా తనకు సమర్పించాలని గ్రంథాల సంస్థ కార్యద ర్శిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రాంగణంలో ఉన్న డిజిటల్ లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠకులతో మాట్లా డుతూ ప్రస్తుతం గ్రంధాలయం ద్వారా అందుతున్న పుస్తక సేవలు గురించి అడిగి తెలుసుకు న్నారు. నిరుద్యోగ యువత గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని సత్ఫలితాలు సాధించాలని సూచిం చారు. అనంతరం సందర్శకుల రిజిస్టర్ లో జాయింట్ కలెక్టర్ సంతకం చేశారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటీ సభ్యులైన వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్, డిప్యూటీ డిఇఒ శ్రీనివాసరావు, డిపిఒ ఏవో సోమశేఖర్, సమా చార శాఖ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, డిప్యూటీ లైబ్రరీ కమ్మన్న కిరణ్, రామాంజనమ్మ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.


గ్రంథాలయసిబ్బందితో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

# తగ్గిన జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, అక్టోబర్ 9 ప్రభాతవార్త
తగ్గిన జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాటాడుతూ కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ కారణంగా నిత్యావసరసరుకుల ధరలతో పాటు, అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడం జరిగిందని పేర్కొన్నారు. ప్రధానంగా జీవిత బీమా, మెడికల్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ లేకపోవడంతో పేదవారికి ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు జీఎస్టీ ప్రయోజనాలపై ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారా యణస్వామి, అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీదేవి, ఆర్డీఒ శ్రీనివాసులు మాట్లా డుతూ అన్ని రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గింపు హర్షించదగ్గ విషయ మన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాగభూషణం, మండల కన్వీనర్ రామన్నచౌదరి, జెడ్‌పిటిసి కదిరప్ప, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, నాయకులు తలారి మస్తానప్ప, బండారు ఆనంద్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, న్యాయ వాది బిఎస్ కృష్ణారెడ్డి, నాయకులు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, ఫజులు, పాల మల్లికార్జున, మాతృనా యక్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# విరాళంగా ఓ.జి. ప్రీమియం షో ఆదాయం రూ 80 వేలు, టన్ను ఐరన్

హిందూపురం అక్టోబర్ 9 ప్రభాతవార్త
హిందూపురం పట్టణంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన ఓ.జి. సినిమా ప్రీమియం షో ద్వారా వచ్చిన ఆదాయం రూ. 80,000 తో పాటు ఒక టన్ను ఐరన్ ను జనసేన హిందూపురం మండల అధ్యక్షులు చక్ర వర్తి ఆధ్వర్యంలో విరాళంగా అందజేశారు. పట్టణంలోని బాపూజీ నగర్ లో నూతనంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం జరుగు తుంది. ఆలయ నిర్మాణానికి తన వంతు కీలకమైన సహకారం అందిం చేందుకు చక్రవర్తి ముందుకు వచ్చారు. ప్రీమియం షో ద్వారా వచ్చిన ఆదాయాన్ని తాను తీసుకోకుండా గుడి కోసం అందించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంకాలం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్రబాబు శ్రీనివాసరావు జనసేన అసెంబ్లీ ఇన్చార్జ్ ఉమేష్ మున్సిపల్ చైర్మన్ రమేష్ చేతుల మీదుగా సంఘ పెద్దలు పక్కిరప్ప, మోహన్ బాబు, ఆంజనేయులుకు ఈ మొత్తాన్ని అందించారు. కిషోర్ ,మంజు, శివ, కుమార్‌లతో పాటు కార్యక్ర మంలో బాలకృష్ణ పి ఎ బాలా జీ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ మునిసిపల్ చేర్మెన్ అనిల్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, 31వార్డు ఇంచార్జ్ సుమో శీన, 18వార్డ్ కౌన్సిలర్ సతీష్, 25 వ వార్డ్ కౌన్సిలర్ రఘు, బాపూజీనగర్ వాసులు నల్లప్ప, సుధాకర్, వెంకటేషులు, రామాం జి, యేసు, సన్నీ, మహేష్, రాజు, శంకర తదితరులు పాల్గొన్నారు.


విరాళామందిస్తున్న దృశ్యం

# పీఎం సూర్య ఘర్ పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించండి

## - అవకాశం ఉన్న ప్రతి ఇంటిపై సోలార్ కనిపించాలి - పీఎం సూర్య ఘర్ ప్రతినిధులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన - వెంకటాపురంలో బడ్డింగ్ లీఫ్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం

రామగిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త
పీఎం సూర్య ఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో బడ్డింగ్ లీఫ్ ఇన్ ఫ్రా టెక్ ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా పీఎం సూర్యఘర్ పథకం అమలయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముందుగా పథకం గురించి ప్రతి ఒక్కరికీ అర్థమైతే అందరూ తీసుకునేందుకు ముందుకొస్తారన్నారు. కేవలం గృహ వినియోగదారులు మాత్రమే కాకుండా పాఠశాలలు, ఎవరైనా కంపెనీలు వంటి వాటి మీద కూడా పెద్ద ఎత్తున సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకు నేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు గురించి తెలియజే యాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించు కోవచ్చన్నారు. కనీసం పది చదరపు మీటర్లు లేదా వంద చదరపు అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. గృహానికయ్యే విద్యుత్ ఛార్జీల మొత్తాన్ని తగ్గించుకోవడంతో పాటు అదనంగా ఉత్పత్తయ్యే విద్యుత్‌ను విక్రయించుకోవచ్చన్నారు. లాంటి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.


బడ్డింగ్ లీఫ్ కంపెనీ ప్రతిని ధులతో సమావేశంలో మాట్లా డుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# ఇంటింటికి జిఎస్‌టి ఫలాలు...ప్రజలకు ప్రత్యక్ష లాభం..!!

## - గోరంట్ల ఏరియా ఆసుపత్రి వద్ద తగ్గిన జిఎస్‌టి రేట్లపై అవగాహన సదస్సు - "సూపర్ జీఎస్టీ సూపర్‌సేవింగ్స్"పై అవగాహన కార్యక్రమం - ప్రజా ఆరోగ్య పరిరక్షణకు...దోహదం చేస్తున్న జీఎస్టీ తగ్గింపు - హాజరైన మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

గోరంట్ల, అక్టోబర్ 9 ప్రభాతవార్త
గోరంట్ల ఏరియా ఆసుపత్రిలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్"పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ ఆఫ్తాబ్ ఆధ్వ ర్య ంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ హాజరయ్యారు. వైద్య పరికరా లపై జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గించడంపై ప్రజలకు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించడం, కేంద్ర ప్రభుత్వం వైద్య రంగంలో వినియోగించే పరికరాలపై జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతంకు తగ్గించడం ద్వారా ఆరోగ్య సేవల ఖర్చును తగ్గిస్తూ, ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూర్చే కీలక నిర్ణయం తీసుకుందన్నారు. వైద్య పరికరాలపై జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతంకు తగ్గించడం ఆరోగ్య రంగానికి మైలురాయి నిర్ణయం. ఈ నిర్ణయం వలన ఆసుపత్రులు తక్కువ వ్యయంతో ఆధునిక వైద్య పరికరాలు కొనుగోలు చేయగలుగుతాయని దీని ఫలితంగా చికిత్స సేవలు మరింత తక్కువ ధరకే ప్రజలకు అందుతాయని తెలిపారు.
ముఖ్యంగా ప్రభుత్వాసుపత్రులు ఈ నిర్ణయంతో గణనీయంగా లాభపడతాయని, చివరికి ఈ ప్రయోజనం ప్రజ లకు నేరుగా చేరుతుందని మంత్రి సవితమ్మ తెలిపారు. అధికారులు వైద్య పరికరాలపై జీఎస్టీ తగ్గింపుతో కలిగే ఆర్థిక ప్రయోజనాలను, ప్రజలకు అందే మెరుగైన సేవలను వివరించారు. ఆసు పత్రి వైద్యులు, సిబ్బంది ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇది ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలకమైన ముం దడు గని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, హస్తకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, మాజీ సర్పంచు నరేష్, నిమ్మల శ్రీధర్, నిమ్మల విద్యా ధరణి, తహశీల్దార్ మారుతిప్రసాద్, జయరాం, ఆసుపత్రి వైద్య సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రిలో పరికరాలను పరిశీలిస్తున్న మంత్రి, కలెక్టర్


మంత్రి, కలెక్టర్‌ను సన్మానిస్తున్న టిడిపి నేత శ్రీధర్

# రూ 50 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడిషనల్ రూమ్ ప్రారంభం

## ప్రజల కోసం ఏమైనా చేస్తాం.... మంత్రి సవితమ్మ

సోమందేపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త ,
అన్ని రంగాలలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నిలబడే లక్ష్యంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మాత్యులు సవితమ్మ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల సౌకర్యం కోసం నిర్మించిన అదనపు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రూ 50 లక్షలు నిధులతో మండల ప్రజల కోరిక మేరకు అడిషనల్ గదిని ప్రజల అవసరాలు తీర్చే విధంగా అన్ని రకాల ఆధునిక పరికరాలతో ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. గత 6 సంవత్సరాలగాసోమందేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అప్పటి తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రి కోసం మంచి చేయాలని ఉద్దేశంతో పత్రికా విలేకరి సుధీర్ను అడగగా గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేయడం మంచి జరుగుతుంది సలహా మేరకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా గడచిన ఏడాదిన్నర కాలంలో సుమారు 2 కోట్ల రూపాయలు నిధులతో వివిధ అభివృద్ధి పనులకు వినియోగించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా 24 గంటల ఆసుపత్రిగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తానన్నారు. అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ అని ప్రజలు గుర్తించాలన్నారు. నేడు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులుగా రాష్ట్రానికి వస్తున్నాయని, దీంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. 2027 సంవత్సరానికి పోల వరం పూర్తి చేస్తామన్నారు. పెనుకొండ అప్పటికి ఇప్పటికిఇ పెను గొండవ్యా ప్తంగా సుమారు 50 కోట్ల రూపాయల పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నా రు. కియా పరిశ్రమ అనుబంధ పరిశ్రమలతో నియో జకవర్గం లోని ఐదు మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు జరుపుతున్నా మన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి ముందుకొచ్చిన బ్రదర్స్ అశ్వత సోదరులను మంత్రి సవతమ్మ శాలు వాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప్పర, సగర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట్ రాముడు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, హిందూపురం పార్లమెంటు టిడిపి కార్యవర్గ సభ్యులు నీరు గంటిచంద్రశే ఖర్, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశు లు, సిద్దలింగప్ప రామకృష్ణ సంజీ వరెడ్డి, భాను కీర్తి, టిడిపి పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, అశ్వ త్తప్ప, ఉప్పర బాబ య్య, ప్రభాకర్, సోము, మద్దిలేటి, డీలర్ రమేష్, డీలర్ బాలు, మనోజ్, డాక్టరు ఓంకార్ హాస్పిటల్ సిబ్బంది , హాస్పిటల్ నర్స్ ,తదితరులు పాల్గొన్నారు.


ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న మంత్రి సవితమ్మ

# వివాదాలకు వేదిక..ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## : వర్గ విభేదాల తీవ్రతను పెంచుతున్న రెవెన్యూ అధికారులు

యాడికి(తాడిపత్రి),అక్టోబరు9, ప్రభాతవార్త: ప్రజా సమస్యలకు సామరస్య పూర్వక పరిష్కారం చూపాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను యాడికిలోని అధికారులు వివాదాలకు వేదికగా మారుస్తున్నారు. తరచూ అవినీతి ఆరోపణలకు గురవుతున్న ఇక్కడి రెవెన్యూ కార్యాలయం ప్రస్తుతం ఘర్షణ వాతావరణాలకు కూడా దారి చూపుతోందనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది. ఒక వర్గం తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఇక్కడి రెవెన్యూ అధికారులను సంప్రదించగానే వారి ప్రత్యర్థులకు వెంటనే సమాచారం చేరవేయడం, రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడటంతో గ్రామాల్లో కక్షపూరిత వాతావరణం రెట్టింపవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం కొందరు అసాంఘిక వ్య(శ)క్తులను, రాజ్యాంగేతర శక్తులను చెంతనే కూర్చోబెట్టుకొని సామాన్యుల సమస్యలపై చిన్నచూపు ప్రదర్శించడం, తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చే బాధితుల సమస్యల్లో సదరు వ్యక్తులు, శక్తులు రెవెన్యూ అధికారుల ఎదుటే జోక్యం చేసుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఓ ప్రభుత్వ స్థలం ఆక్రమణ విషయమై రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేయడానికి వచ్చిన తమపై సదరు స్థలంలో ఆక్రమణలను ప్రోత్సహిస్తున్న వ్యక్తికి సమాచారమిచ్చి తమపై దాడికి ఉసి గొల్పాడని ఎమ్మార్పీఎస్ నాయకులు రెవెన్యూ ఉన్నతాధికారులకు సదరు రెవెన్యూ అధికారిపై ఫిర్యాదు చేయడం అప్పట్లో వివాదాస్పదంగా మారింది. మరోసారి ఆ రెవెన్యూ అధికారి ఓ పోలీసు అధికారి కలసి అసాంఘిక వ్యక్తులతో కూర్చొని పాత్రికేయులను నిల్చోబెట్టి వ్యంగ్యంగా మాట్లాడటం, సదరు పోలీసు అధికారి పాత్రికేయులను బెదిరించే ధోరణిలో మాట్లాడటం కూడా చర్చనీయాంశంగా మారింది. బోయరెడ్డిపల్లి భూ సమస్య విషయంలో బాధితులను తరచూ తిప్పుకుంటూ ఉండటంతో రెవెన్యూ కార్యాలయానికి ఆ బాధితులు వచ్చినప్పుడు మరో వర్గానికి చెందిన వ్యక్తులు కూడా ఆవేశంగా అక్కడికి రావడం, ఆ తర్వాత సంయమనం పాటించి వారు వెనుదిరగడంతో పెను వివాదం తప్పింది. ఇటీవల వెంగన్నపల్లికి చెందిన కొందరు బాధితులు తమకు స్మార్ట్ రేషన్ కార్డులు అందకు ండా అడ్డు కుంటున్నారని గతంలో ఫిర్యాదు చేశామని, వాటి పరిస్థితి ఎంతవరకు వచ్చిందని తెలుసు కోవడానికి సదరు రెవెన్యూ అధి కారి వద్దకు వచ్చారు. ఆ సమయం లో అదే గ్రామానికి చెందిన తమ ప్రత్యర్థి సదరు రెవెన్యూ అధికారి ఎదుటే బెదిరింపులకు పాల్పడ్డాడని, అతనిపై చర్య లు తీసుకోమని సదరు బాధితులు ఏఎస్పీకి ఫిర్యాదు చేయాల్సి వచ్చింది. లక్షుంపల్లికి చెందిన ఓ భూ సమస్య ఆ గ్రామంలోని ఓ సామాజిక వర్గాన్ని రెండు గ్రూపులుగా విడగొట్టింది, అదే గ్రామానికి చెందిన ఓ నాయ కుడు రెవెన్యూ కార్యాల యంలో ఉండగా ఓ రెవెన్యూ అధికారి సదరు సమస్యలో జోక్యం చేసుకొని పరిష్కరిం చకూడదా అంటూ ఆ నాయకునితో వ్యాఖ్యానించడం, ఆ విషయంలో సదరు నాయ కుడు ప్రతి స్పందించడం జరిగింది. ఈ సందర్భంలో రెవెన్యూ కార్యాల యంలోనే ఉన్న ఆ భూమికి సంబంధించిన వ్యక్తి ఆ నాయకుని ప్రతిస్పం దనకు స్పందించి దాడికి దిగడం, సదరు వ్యక్తిపై కేసు నమోదు చేయడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి వివాదస్పద పరిస్థితులకు, అవినీతి ఆరోపణలకు కారణమవుతున్న ఆ రెవెన్యూ అధికారిపై ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఎన్నో వివాదాలకు వేదికగా మారుతున్న రెవెన్యూ కార్యాలయ స్థితి గతులపై రెవెన్యూ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల వ్యాప్త ప్రజలు కోరుతున్నారు.


యాడికి తహసీల్దార్ కార్యాలయం

# చెత్త నుండి సంపదను పెంచండి...గ్రామ అభివృద్ధికి వాడండి

## -- గోరంట్లలో చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

గోరంట్ల, అక్టోబర్ 9 ప్రభాతవార్త
గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయం పరిధిలోని చెత్త సంపద కేంద్రాన్ని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోరంట్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో గల చెత్త సంపద కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం, వానపాముల తయారీ అక్కడ ఏర్పాటు చేసిన సుందరమైన పార్కు వంటి వాటిని ఆయన పరిశీలించారు. చెత్త నుండి సంపదను మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అక్కడ విధుల్లో ఉన్న పారిశుద్ధ్య కార్మికు లతో కలెక్టర్ పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యానవనం ఆవరణలో కలెక్టర్ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిపిఒ సమత, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి, సర్పంచు సరోజా నాగేనాయక్, ఎంపిడిఒ కమలాబాయి, ఈఒ సుబ్రహ్మణ్యం, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.


ఉద్యానవనంలో మొక్కలు నాటుతున్న కలెక్టర్


నిల్వ ఉన్న చెత్తను పరిశీలిస్తున్న కలెక్టర్

# పోలీస్‌స్టేషన్‌ను టిడిపి కార్యాలయంగా మార్చిన సిఐపై చర్యలు తీసుకోరా

## - పయ్యావుల సోదరులు చెప్పిందే వేదంగా పాటిస్తారా - మాజీ ఎమ్మెల్యే వవిశ్వేశ్వర్‌రెడ్డి విమర్శ

అనంతపురం సిటీ, అక్టోబర్ 9 ప్రభాతవార్త
ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు సిఐ పోలీస్‌స్టేషన్‌ను టిడిపి కార్యాలయంగా మార్చేసినా చర్యలు తీసుకోరా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కూడేరు మండలంలో ఇంటి సమస్య విషయంలో వైసిపికి చెందిన వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే బాదు ల్యలపై సిఐ చర్యలు తీసుకోకపోగా పయ్యావుల శీనప్ప వద్దకు వెళ్లి పార్టీ కండువాలు వేసుకోవాలంటూ సూచించారన్నారు. బాధితులకు ఇష్టం లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో వారు టీడీపీ కండువాలు కప్పు కోవాల్సి వచ్చిందన్నారు. టీడీపీ నేతలు పార్టీ కండువాలతోనే పోలీస్‌స్టేషన్‌లో కేక్ కటింగ్ నిర్వహించిన వీడియోలు సోషి యల్ మీడియాలో వైరల్‌గా మారాయన్నారు. ఆధారాలతో పోలీసు ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేసినా సిఐపై చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శిం చారు. అదే విధంగా బహిరంగంగానే వైసిపి వారు స్టేషన్ మెట్లు ఎక్కరాదంటూ సిఐ మాట్లాడటమే కాకుండా స్టేషన్‌కు వెళ్లిన వైసిపి నేతలు ఆత్మగౌర వం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా జూదం, అక్రమ ఇసుక తరలింపు, అక్రమ మైనింగ్‌లు జరుగు తున్నా పోలీసులు పట్టించు కోవడం లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపిలో యాక్టివ్‌గా ఉన్న నేతలపై బెదిరింపులకు పాల్పడు తున్నారని, పయ్యావుల సోదరులు పోలీసులను అడ్డం పెట్టుకుని పొలిటిక్స్ చేస్తున్నా రన్నారు. పయ్యావుల కేశవ్ చేసిన అభివృద్ధి ఏదైనా ఉందంటే విచ్చల విడిగా జూద కేంద్రాల ఏర్పాటు, బెల్టు షాపుల ఏర్పాటులు అన్నారు. కూడేరు సిఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా ధర్నా చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరన్నతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నేతలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి